క్లుప్తంగా

బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ కృష్ణప్రసాద్

సరుబుజ్జిలి: విద్యార్థులు తమ మేధాశక్తికి తరచూ పదునుపెట్టాలని స్థానిక ఎస్ఐ కూటికుప్పల కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని చిగురువలస గ్రామంలో విద్యార్థులకు మండల స్థాయి ట్యాలెంట్ టెస్ట్ మంగళవారం నిర్వహించారు. ఈ టెస్ట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. పంచాయతీ కార్యదర్శి బుడుమూరు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

150 మందికి కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పోలాకి: మండలంలోని పిన్నింటిపేట సత్యసాయి మందిరంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకంలో భాగంగా 150 మందికి కంటి పరీక్షలు చేపట్టారు. 80 మందికి పలు రకాల చికిత్సలు అవసరమని వైద్యులు ఆర్.దుర్గాభవానీ, సాంబశివరావు గుర్తించారు. 41 మందికి తొలి విడతలో శస్త్రచికిత్సకు ఎంపిక చేసి విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్‌కు తీసుకువెళ్లినట్లు క్యాంప్ కో–ఆర్డినేటర్ ఎం.సాయికుమార్ తెలిపారు.

సక్రమంగా పనిచేస్తేనే వేతనం గిట్టుబాటు



గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

సరుబుజ్జిలి: రెండుపూటలా సక్రమంగా ఉపాధి పనులు చేస్తేనే గరిష్ట వేతనం గిట్టుబాటు అవుతుందని రావివలస సర్పంచ్ వండాన కృష్ణ అన్నారు. గ్రామంలో ఉపాధి హామీ సోషల్ ఆడిట్ గ్రామసభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటి వరకు నిర్వహించిన పనులు, వేతనదారుల వివరాలు, వేతనాలు గురించి చదవి వినిపించారు. భవిష్యత్‌లో చేపట్టనున్న పనుల గురించి చర్చించారు. పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, సోషల్ ఆడిట్ డీఆర్పీలు, వేతనదారులు పాల్గొన్నారు.

పశువ్యాధులపై అప్రమత్తం



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ ఆనందరావు

ఆమదాలవలస రూరల్: పశువులకు సక్రమించే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ ఏడీఏ ఆర్.ఆనందరావు అన్నారు. మండలంలో సైలాడ గ్రామంలో గల రైతు భరోసా కేంద్రంలో మంగవారం పశువిజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పాడి–పంటతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. వర్షాకాలంలో పశువులకు పలు రకాల వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున ముందస్తుగా టీకాలు వేయించాలన్నారు. పశువులకు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం పశుసంచార వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంచార వాహన డాక్టర్ స్వర్ణకీర్తి, రైతులు, డిప్లొమా విద్యార్థులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడాలి



మాట్లాడుతున్న డిప్యూటీ ఈఓ పగడాలమ్మ

సారవకోట: విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంచాలని టెక్కలి డివిజన్ డిప్యూటీ ఈఓ జి.పగడాలమ్మ సూచించారు. మండలంలోని సారవకోట, బుడితి, అలుదు, చిన్నకిట్టాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్క్‌బుక్స్ ఎప్పటికప్పుడు సరిదిద్దాలని, లెసన్ ప్లాన్‌ను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు వచ్చే 10వ తరగతి పరీక్షలలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఎంఈఓ ఎం.వి.రమణ, సారవకోట, అలుదు ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు రామకృష్ణ, తంప రామారావు పాల్గొన్నారు.

చురుగ్గా జగనన్న ఆరోగ్య సురక్ష



బూర్జ: ఓవీపేటలో వైద్య తనిఖీలు చేపడుతున్న వైద్య సిబ్బంది

● ఈ నెల 30 నుంచి గ్రామాల్లో వైద్య సేవలు

ఎల్.ఎన్.పేట: అవసరం అనుకున్న వారందరికీ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందని తురకపేట ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ లక్ష్మీదీప్ అన్నారు. కుశమలపాడు గ్రామంలో మంగళవారం ఇంటింటా ఆరోగ్య సర్వే చేపట్టారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకుంటున్నారన్నారు. ఏదైనా అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు రక్తపోటు, మధుమేహం, రక్త హీనత వంటి వైద్య పరీక్షలు చేసి వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 29వ తేదీ వరకు ఇంటింటా సర్వే చేస్తామన్నారు. 30వ తేదీ నుంచి నిపుణులైన వైద్యులతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.



జలుమూరు: అల్లాడలో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

గిరిజన గ్రామాల్లో..

మెళియాపుట్టి: గ్రామాలలో జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. మండలంలోని ఎత్తైన, గిరిజన గ్రామమైన హడ్డవాడతో పాటుగా నడసంద్ర, జలకలింగపురం తదితర గ్రామాలలో బీపీ, సుగర్, మలేరియా, డెంగీ, హిమోగ్లోబిన్ తదితర పరీక్షలను మెళియాపుట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు గ్రీష్మ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు.

ఓవీపేటలో..

బూర్జ: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పల్లె ప్రజలకు ఒక వరమని గుత్తావల్లి పీహెచ్‌సీ వైద్యులు అన్నారు. ఓవీపేట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. బూర్జ పీహెచ్‌సీ పరిధిలో అల్లెన, పనుకపర్త, పెద్దపేట, ఏపీపేట, నీలాదేవీపురం, మామిడివలస, లంకాం గ్రామాలలో వైద్య పరీక్షలు చేపట్టారు.

అల్లాడలో..

జలుమూరు: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మరింత మెరుగైన వైద్యం అందించేందుకు వీలుపడుతుందని సైరిగాం పీహెచ్‌సీ మెడికల్ అధికారి పి.గురునాథరావు అన్నారు. అల్లాడ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. చికిత్సకు ఎంపిక చేసిన విద్యార్థులకు పూర్తిస్థాయి వైద్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కళ్లద్దాలు, మందులు అవసరమైన వారికి అందించడం జరుగుతుందన్నారు. హెచ్‌ఎం లలిత కుమారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షలు

నరసన్నపేట: మండలంలోని మాకివలస పీహెచ్‌సీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇంటింటా సర్వే నిర్వహించారు. కరగాం, జమ్ము, నరసన్నపేటల్లో ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. ఏడు రకాల పరీక్షలు చేసి వివరాలు నమోదు చేశారు.



ఎల్.ఎన్.పేట: కుశమలపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది



నరసన్నపేట: కరగాంలో వైద్య పరీక్షలు చేస్తున్న మాకివలస పీహెచ్‌సీ సిబ్బంది



మెళియాపుట్టి: హడ్డివాడలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వర్షం నీటిని ఒడిసి పట్టాలి



నరసన్నపేట: తామరాపల్లిలో నీటి గుంతలను పరిశీలిస్తున్న పీడీ చిట్టిరాజు



మెళియాపుట్టి: మెళియాపుట్టిలో ఇంకుడు గుంతల పనులను పరిశీలిస్తున్న ఏపీడీ శైలజ

నరసన్నపేట: వర్షం నీరు భూమిలో ఇంకింప చేయడానికి ప్రతిఒక్కరూ చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు అన్నారు. తామరాపల్లిలో నిర్మాణం చేస్తున్న ఇంకుడు గుంతల పనులను మంగళవారం పరిశీలించారు. వర్షం నీరు ఇంకింప చేస్తే భూమికి మేలు జరుగుతుందన్నారు. చెన్నాపురం, నడగాం, నరసన్నపేట, తామరలపాల్లి, మాకివలస, మడపాం, కామేశ్వరిపేటల్లో వర్షం నీరు ఇంకింప చేసే గుంతలు నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ పనులు సకాలంలో పనులు చేపట్టాలన్నారు. మొక్కల సంవరక్షణపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. నరసన్నపేట ఏపీఓ యుగంధర్, ఈసీ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: వర్షంనీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ (ఇంకుడు గుంతలు) నిర్మాణాలను చేపడుతున్నట్లు టెక్కలి ఏపీడీ శైలజ అన్నారు. మెళియాపుట్టిలో నిర్మాణం చేపడుతున్న పనులను మంగళవారం పరిశీలించారు. ఒక్కో స్ట్రక్చర్ నిర్మాణానికి సుమారు రూ.50 వేలు అంచనా విలువలతో పనులు చేస్తున్నామన్నారు. మండలంలో 8 గ్రామ పంచాయతీలలో నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఉపాధి సిబ్బందితో సమీక్షించారు. మండలంలో చేపట్టిన ఉపాధి పనులను త్వరలోనే రాష్ట్ర బృందం సభ్యులు తనిఖీ చేపట్టనున్నారని, రికార్డులు పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలన్నారు. శతశాతం మొక్కలను సంరక్షించాలన్నారు. హార్టీకల్చర్ మేనేజర్ శామల, ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి ఉన్నారు.

21 గ్రామాల్లో రీసర్వే పూర్తి

సారవకోట: మండలంలో 21 రెవెన్యూ గ్రామాలలో భూ సర్వే పూర్తయినట్లు టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను మంగళవారం పరిశీలించారు. 42 రెవెన్యూ గ్రామాల్లో 21 గ్రామాలలో భూరీ సర్వే పూర్తి చేసి స్టోన్ ప్లాంటేషన్ కూడా పూర్తిచేసినట్లు తెలిపారు. మిగిలిన 21 గ్రామాలలో డ్రోన్ సర్వే పూర్తయిందని, ఇందులో నాలుగు గ్రామాలలో సాంకేతిక సమస్యలు రావడంతో మరలా రీ డ్రోన్ సర్వే చేసేందుకు ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిపారు. 2003 కంటే ముందు ఎవరికై తే డీ పట్టాలు ఇచ్చారో వారికి, వారి కుటుంబ సభ్యుల ఆధీనంలో ఉంటే వారికి పూర్తిస్థాయిలో హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విధంగా టెక్కలి డివిజన్ పరిధిలో 185 రెవెన్యూ గ్రామాలలో 12 వేల ఎకరాల వరకు హక్కు కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. సారవకోట మండలంలో 3 వేల ఎకరాల వరకు హక్కు కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు. డిప్యూటీ తహసీల్దార్ డి.మధుబాబు ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ



సరుబుజ్జిలి: అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు



సారవకోట: విజయగణపతి స్వామివారి ఉత్సవ విగ్రహానికి తిరువీధి నిర్వహిస్తున్న భక్తులు



108 రకాల నైవేద్యాలతో తిరువీధి నిర్వహిస్తున్న భక్తులు



ఆమదాలవలస రూరల్: దూసిలో అఖండ దీపారాధన

సరుబుజ్జిలి: మండలంలోని పురుషోత్తపురం గ్రామంలో వినాయక ఉత్సవాలు సందర్భంగా యువత అధ్వర్యంలో మంగళవారం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఎల్.ఎన్.పేట: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఎల్.ఎన్.పేట, తురకపేట సెంటర్లోని వినాయక మండపాల వద్ద వేలాది మంది భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. మంగళవారం రాత్రి వినాయక నిమజ్జన కార్యక్రమాలను చేపట్టారు.

విజయగణపతి స్వామికి ఊరేగింపు..

సారవకోట: మండలంలోని అవలింగి విజయగణపతి స్వామి వారి ఆలయంలో వినాయక చవితి నవరాత్రులు ముగియడంతో స్వామి వారి ఉత్సవ విగ్రహానికి భక్తిశ్రద్ధలతో తిరువీధి నిర్వహించారు. 9 రోజులపాటు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. స్వామివారి ఉత్సవ విగ్రహానికి పల్లకిలో తిరువీధి నిర్వహించినట్లు అర్చకులు జానీ ప్రసాద్ తెలిపారు. అవలింగి, బుడితి, చీడిపూడి గ్రామాలలో తిరువీధి నిర్వహించామన్నారు.

అఖండ దీపారాధన

ఆమదాలవలస రూరల్: మండలంలో దూసి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు అఖండ దీపారాధన చేపట్టారు. శివలింగం, త్రిశూలం, శంకు, చక్రం అకారాల్లో దీపారాధన చేశారు. యువత కలిసికట్టుగా ఉత్సవాలు నిర్వహించడంతో సందడి వాతావరణం నెలకొంటుంది.

నైవేద్యం సమర్పయామి

కొత్తూరు: స్థానిక దేవరవీధిలో ప్రతిష్టించిన గణపతికి గురువారం 108 రకాల నైవేద్యాలు సమర్పించారు. ముందుగా 108 ప్రసాదాలతో మహిళలు తిరువీధి నిర్వహించారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

బూర్జ: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం మెరుగుపడుతుందని జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా గ్రీన్ అంబాసిడర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎల్‌పీఓ గోపి బాల హాజరై మాట్లాడారు. పంచాయతీలలో బడ్జెట్ ఉంటే మొదట చెల్లింపులు గ్రీన్ అంబాసిడర్లకే జరుగుతుందన్నారు. ఎవరూ అధైర్య పడాల్సిన పనిలేదన్నారు. అందరూ విధి నిర్వహణలో పాల్గొనాలన్నారు. రానున్న రోజుల్లో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లను సత్కరించారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, తహసీల్దార్ ఎస్.రమణారావు, డీపీఆర్సీ రిసోర్స్ పర్సన్ శాంతికుమారి, ఈఓపీఆర్డీ పి.విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్ ఏగు అనురాధ, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు రామారావు

రహదారులు బాగుచేయాలని వినతి

పోలాకి: నరసన్నపేట నియోజకవర్గంలోని ఆర్‌అండ్‌బీ రహదారుల మరమ్మతుల కోసం నిధులను వెచ్చించాలని ఆర్‌అండ్‌బీశాఖ చీఫ్ ఇంజినీర్లు నయీముల్లా, వేణుగోపాలరెడ్డిని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య కోరారు. మంగళవారం విజయవాడలోని ఆర్‌అండ్‌బీశాఖ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సూచనల మేరకు పలు రహదారుల మరమ్మతులపై నివేదిక తయారుచేసి అధికారులకు అందజేశారు. తక్షణం ఆయా రహదారులు మరమ్మతులు చేపట్టాల్సిన అవసరాన్ని వివరించారు. సానుకూలంగా స్పందించిన అధికారులు జిల్లా ఆర్‌అండ్‌బీ సూపరింటెండెంట్‌కు అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

సమస్యలు పరిష్కరించాలి

పోలాకి: మండలంలోని సుసరాం కనకదుర్గమ్మ ఆలయం ఆస్తులు, తీరప్రాంత గ్రామాల ప్రజల హౌసింగ్‌లో సాంకేతిక లోపాలు, ఆక్వా రైతులకు అనుమతులు, పలువురి అర్హులకు ఇళ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాలని డీసీసీబీ చైర్మన్ రాజేశ్వరరావు అన్నారు. స్థానిక తహసీల్దార్ శ్రీరాములును మంగళవారం కలిసి సమస్యలు వివరించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రతిపక్ష టీడీపీ నాయకులకు ప్రజల సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, పరిపాలనలో ఏవైనా లోపాలు ఉంటే ఎత్తిచూపాల్సిన ప్రతిపక్షం అసెంబ్లీకి వెళ్లకుండా రాజకీయాలు చేస్తుండటాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఆదేశాలతో క్షేత్రస్థాయి సమస్యలను అధికారుల దృష్టికితీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూస్తున్నామని తెలిపారు. రాష్ట్ర నృత్య అకాడమీ డైరెక్టర్ లండ యర్రయ్య, సుసరాం ఆలయ కమిటీ చైర్మన్ సనపల అప్పలసూరి తదితరులు ఉన్నారు.



తహసీల్దార్‌కు సమస్యలు వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ రాజేశ్వరరావు

గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

ఎల్.ఎన్.పేట: గ్రామాల్లో కనీస సౌకర్యాలను కల్పించేందుకు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ కార్యదర్శులు కీలకంగా పని చేయాలని ఎంపీడీఓ ఆర్.కాళీప్రసాద్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. పారిశుద్ధ్య పనులు, వీధి లైట్లు వేయించటం, అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవటంతో పాటు ప్రభుత్వం చేపట్టిన పలు రకాల సర్వేలను సకాలంలో పూర్తిచేయటం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈఓపీఆర్డీ ఐ.పద్మజ తదితరులు పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి శ్రీకాంత్

జలుమూరు: ఫైలేరియా రోగులకు కిట్లు మరింత ఉపయోగకరంగా ఉంటాయని జలుమూరు పీహెచ్‌సీ మెడికల్ అధికారి తాడేల శ్రీకాంత్ అన్నారు. జలుమూరు పీహెచ్‌సీలో మంగళవారం ఫైలేరియా కిట్లు పంపిణీ చేశారు. హెచ్ఎస్ చిన్నరాజులు, సీహెచ్ఓ పద్మావతి, పీహెచ్ఎస్ రాజ్యలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్కేటింగ్ ఎంపిక పోటీలు



స్కేటింగ్ చేస్తున్న క్రీడాకారులు

పాతపట్నం: శ్రీకాకుళం జిల్లా స్కూల్ గేమ్స్ స్కేటింగ్ ఎంపిక పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించామని పీడీ వై.శేఖర్‌బాబు తెలిపారు. పాతపట్నం సెయింటిన్స్ స్కూల్ ఆవరణలో స్కేటింగ్ ఎస్‌జీఎఫ్ అండర్–11, అండర్–14, అండర్–17 బాలబాలికల విభాగంలో ఎంపికలు జరిగాయి. ఎంపిక పోటీలను ప్రిన్సిపాల్ ఫింకీ పాల్ ప్రారంభించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన స్కేటింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు. పీఈటీలు కృష్ణ, లక్ష్మణరావు, శ్రీను, వసంతరావు, లక్ష్మీనారాయణ, రాజశేఖర్, ఉర్మిళ, షణ్ముఖరావు, లోకేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పలువురి విద్యార్థుల ఎంపిక



ఎల్.ఎన్.పేట: రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



పొందూరు: రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు



పాతపట్నం: విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణతార, అధ్యాపకులు

ఎల్.ఎన్.పేట: రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ పోటీల్లో ఎల్.ఎన్.పేట మండలం కరకవలస జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం పాలక రామారావు, ఎంఎస్ఓ, పాఠశాల పీడీ డి.యశోద తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టౌన్‌హాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాఠశాలకు చెందిన వై.దిలీప్ (10వ తరగతి), పి.సునీల్ (10వ తరగతి) అండర్ 17లో ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను హెచ్‌ఎం, పీడీ, ఉపాధ్యాయులు అభినందించారు.

పొందూరు: స్థానిక జ్యోతిరావ్‌పూలే గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు చింత సిద్ధు, తేనెల నీలిమాధవ్‌నాయుడులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బి.ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.రాములు తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో అండర్–14 విభాగంలో కబడ్డీలో సిద్ధు, ఖోఖోలో నీలిమాధవ్‌నాయుడులు ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

పాతపట్నం: పాతపట్నం డాక్టర్ బీ.ఆర్.అంబెడ్కర్ గురుకుల బాలకల పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రగ్బీ క్రీడల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఆర్.వి.కృష్ణతార తెలిపారు. మండలంలోని ప్రహరాజపాలెంలో గల అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలల్లో ఎంపికైన విద్యార్థులను మంగళవారం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఇటీవల టెక్కలి డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్–18 రగ్బీ పోటీల్లో ప్రతిభ కనబర్చారన్నారు. కర్నూలు జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి.అర్చన. పీడీ దుర్గమ్మ, పీఈటీ త్రివేణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఒడియా భాషాభివృద్ధికి కృషి

పాతపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒడియా భాషాభివృద్ధికి అందరూ కృషి చేయాలని ఉత్కళ సమితి (భువనేశ్వర్)కు చెందిన భీమ్‌సేన్ మహాపాత్రో, లింగ్విస్టిక్ మైనార్టీ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ పాడి అన్నారు. పాతపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఒడియా పాఠశాలలో హెచ్‌ఎం భీమ్‌సేన్ పండా అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం మంగళవారం నిర్వహిచారు. పాతపట్నం, మెళియాపుట్టి, భామిని, టెక్కలి మండలాల్లో 1, 2వ తరగతి చదువుతున్న ఒడియా విద్యార్థులకు వర్ణ బోధ పుస్తకాలను పంపిణీ చేశారు. ఏపీలో 35 ఒడియా పాఠశాలల్లో ఒడియా లాంగ్వేజ్ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉత్కళ సమ్మేళన వలంటీర్లకు రూ.3 వేల నుంచి రూ.5 వేలు పెంచాలని కోరారు. పూర్ణచంద్ర మహాపాత్రో, ఏపీ, ఒరియా టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బృందావన డోలై, హరబిశ్వాల్, బినోధిని, సురేంద్రపాడి తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డుల మంజూరుకు చర్యలు



సమావేశంలో పాల్గొన్న నాయీబ్రాహ్మణులు

సారవకోట: నాయీబ్రాహ్మణులకు గుర్తింపు కార్డుల మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు వై.రామారావు తెలిపారు. మండల కేంద్రంలో నాయీబ్రాహ్మణులు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఇప్పటికే కార్పొరేషన్ జిల్లాలో పలువురు నాయీబ్రాహ్మణులకు గుర్తింపు కార్డులు మంజూరు చేశారన్నారు. మండలంలోని నాయీబ్రాహ్మణులకు గుర్తింపు కార్డులు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com